విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన

విశాలాంధ్ర-పుల్లలచెరువు : పుల్లలచెరువు మండలంలోని చిన్న పీఆర్‌సీ తండా గ్రామం లో ఫారెస్ట్ అధికారుల ఆధ్వ ర్యంలో పర్యవరణ శుభ్రత అవగాహన సదస్సు శుక్రవా రం చిన్న పీఆర్‌సీ తండా గ్రామంలో ఫారెస్ట్ అధికారులు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎండాకాలంలో ఎండలు తీవ్రత వలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నేటి సమ స్యలు ఎక్కువగా ఉన్న తరుణంలో నీటిని వృధా చేయకుండా చర్యలు తీసుకునే విధం గా ఉండాలి. అడవి ప్రాంతంలో మీకు అనుకూలమైన ప్రదేశంలో గుంతలు రెండు లేదా మూడు కట్టించడానికి పనులను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి గిరి జన తండాలలో ప్రతి ఇంటికి ఎల్ఈడి బల్బులు, ప్రతి ఇంటికి మంచి నీటి కొళాయి సరఫరా చేస్తామని అధికారులు తెలియజేశారు. ఫారెస్ట్ ఎఫ్ఆర్‌వో శ్రీనివాసరావు, బీట్ ఆఫీసర్. దాసయ్య కళ్యాణి వెంకటేశ్వర్లు, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకలలో పాల్గొన్న దారపనేని

విశాలాంధ్ర-పామూరు : సీనియర్ జర్నలిస్ట్ రాగిపాటి సుధాకర్, సుమతి దంపతుల కుమార్తె తేజస్విని, అల్లుడు శివప్రసాద్ దంపతుల కుమారుడు యువన్ష్ సాయి గోగులపాటి ప్రథమ జన్మదిన వేడుకలు గురువారం రాత్రి స్థానిక అనిల్ గార్డెన్స్‌లో నిర్వహిం చారు. ఈ జన్మదిన వేడుకలలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని యువన్ష్ సాయిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కావిటి సుబ్బయ్య, ప్రభుత్వ వైద్యాధికారి గద్దె ఏడుకొండలు, బజాజ్ బుజ్జి బ్రదర్స్, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ మొహిద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : చీరతో ఉరి వేసుకొని ఆత్మ హత్య చేసుకున్న సంఘటన మండలంలోని కడపరాజు పల్లి గ్రామంలో గురువారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం దోర్నాల మండలం కడపరాజు పల్లి గ్రామంలో గోన రంగయ్య అల్లుడు రెండవ కుమార్తె అనురాధ అలి యాస్ శాంతకుమారి భర్త అయిన పేరుమల్ల శాంతయ్య సన్నాఫ్ ఏసుదాసు 26 సంవత్సరాలు. నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం శివాపురం గ్రామానికి చెందిన పేరుమల్ల శాంతయ్య, 26 సంవత్సరాలు అను అతను రాత్రి ఒంటి గంట సమయంలో ఇంటి వరండా ఇనుపరాడ్డుకు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

22న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కొనకనమిట్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 22వ తేదీన సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10:30 గంటలకు ఎంపీపీ ఎం మురళీకృష్ణ అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో ఆర్ జనార్దన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో అన్ని ప్రభుత్వ శాఖల పనితీరుపై సమీక్ష జరుగుతుందన్నారు. సమావేశానికి జెడ్పీటీసీ సభ్యుడు ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు పంచాయితీ కార్యదర్శులు వీఆర్వోలు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

నువ్వుల రైతుల్లో ఆనందం

విశాలాంధ్ర-ముండ్లమూరు : నువ్వు పంట సాగు చేసిన రైతులు ధరలు పెరగడంతో ఆనందంగా ఉన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర పలకడంతో పెట్టుబడి పోను ఆదాయం వస్తుందని రైతులకు తెలుపుతున్నారు. ఎకరాకు 10వేల నుండి 16 ఏళ్ల వరకు పెట్టుబడి అయింది. ఎకరాకు రెండు క్వింటాల్ నుండి మూడు క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చింది. గతంలో ఏప్రిల్ నెలలో నువ్వులు క్వింటా 11600 ధర ఉండగా మే నెల వచ్చేసరికి 12150 రూపాయలుగా వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. ముండ్ల మూరు గ్రామానికి చెందిన రైతు గుంటు పల్లి వెంకటేశ్వర్లు ఎకరానికి మూడు క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని తెలిపాడు. పెటు బడి పోను ఎకరాకు 20 వేల రూ. ఆదాయం వచ్చిందని ఆనందం వ్యక్తం చేశాడు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని కే అగ్రహారం గ్రామం నందు గల డాక్టర్ భాస్కరరావు హాస్పిటల్ ఆవరణంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని విశేష స్పందన వచ్చింది. నల్లూరి నర్సింగ్ హోమ్ హాస్పిటల్ చీఫ్ ఇంజనీరింగ్ ఆఫీసర్ సాదులూరు నరసింహారావు మూర్తి మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు ఉచితంగా వైద్య శిబి రాన్ని నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని సమాజ సేవకు నల్లూరు నరసింహం ఎప్పుడు ముందుంటుందని అతి తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు నల్లూరి నర్సింగ్ హోమ్ నందు అందిస్తున్నామని ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించు కోవాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో 267 మంది పేషెంట్లను పరీక్షించి బీపీ షుగర్ పరీక్ష ఉచితంగా చేసి వారికి ఉచితంగా మందులు అందించడం జరిగిందని నిర్వాహకులు ఆర్ఎంపి సుధాకర్ కిషోర్ తెలియజేశారు.

విలువలతో కూడిన రాజకీయాలు నడిపిన సుందరయ్య

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఒంగోలు నగరంలోని సుందరయ్య భవనం నందు పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు వై సిద్దయ్య పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం సుందరయ్య చిత్రపటానికి సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు పూనాటి ఆంజనేయులు పూలమాలవేసి నివాళులర్పిం చారు. అనంతరం సుందరయ్య 38వ వర్ధంతి సభాకార్యక్రమం జరిగింది. ఈ సభకు సీపీఎం పార్టీ ప్రకాశం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ అధ్యక్షతవహించారు. ఈ సభలో వై సిద్దయ్య మాట్లాడుతూ రాజకీయాలను వ్యాపారంగా మార్చిన బడా పార్టీలుఓటును సరుకుగా మార్చిన బూర్జువా పార్టీలుదేశాన్ని రాష్ట్రాన్ని దోచుకుంటున్న పాలకులు, పేదల ప్రతినిధులుగా ఫోజు పెట్టడం హాస్యాస్పదంఉందని,భూ పంపిణీ, పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాల అంశాన్ని ప్రభుత్వాల ఎజెండాగా మార్చిన ఘనత కమ్యూని స్టులు, ప్రజా ఉద్యమాలదేఅని వారు తెలిపారు. దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, సీపీఎం అఖిలభారత తొలి ప్రధాన కార్యదర్శి, పార్లమెంట్‌లో తొలి ప్రతిపక్ష నేత పుచ్చలపల్లి సుందరయ్య అని వారు గుర్తు చేశారు. పుచ్చలపల్లి సుందరయ్య యువతరానికి ఆదర్శప్రాయుడని తెలుగు గడ్డలో పుట్టి జాతీయ, అంతర్జాతీయ ఖ్యాతి పొందిన మహానేతని కమ్యూనిస్టు ఉద్యమానికి సుదీర్ఘ కాలం పాటు నాయకత్వం వహించిన అగ్ర నేత, స్వాతంత్ర సమరయోధుడని ప్రజాప్రతినిధులు నిజాయితీగా ఎలా ఉండాలో ఆచరణలో రుజువు చేసిన త్యాగశీలి వారనితెలిపారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు మాట్లాడుతూ విశాలాంధ్రలో ప్రజారాజ్యం కోసంకృషి చేసిన వ్యక్తి, వీరతెలంగాణ వీరోచిత పోరాట యోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని వారు తెలియజేశారు. స్వాతంత్రానంతరం దేశంలో, రాష్ట్రంలో పాలించిన ప్రధాన పార్టీ ప్రజల జీవితాల్లో మౌలిక మార్పులు తేలేదని రాజకీయాలను వ్యాపారంగా మార్చారని ఓటును సరుకుగా మార్చేసి నేడుపాలకులు కార్పొరేట్ రాజకీయాలు చేస్తున్నారని ఇది ప్రజాస్వామ్యంకు విరుద్ధమైన చర్యని వారు తెలిపారు. సుందరయ్య విలువలతో కూడిన రాజకీయాలను, సూత్రబద్ధ, సైద్ధాంతిక రాజకీయా లను నడిపారని తెలియజేశారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్న పాలకులు నిత్యం పేదల ప్రతినిధులుగా చెప్పుకొంటూ అదానిలు, కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ, పేద, మధ్య తరగతి ప్రజలను నాశనం చేస్తున్నారని వారుఆవేదనవ్యక్తం చేశారు. పేదల తరపున నిలబడింది, పోరాడింది కమ్యూనిస్టులు, వామపక్షాలు, అభ్యుదయవాదులేనని ఆ వారసత్వాన్ని భవిషత్ లో మరింత ముందుకు అందరం కలిసి ముందుకు తీసుకు పోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్‌కె మాబు కంకణాల ఆంజనేయులు ఒంగోలు నగర కార్యదర్శి జి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కె రమాదేవి, బి రఘురామ్, నగర నాయకులు తంబి శ్రీను, హుస్సేన్, దామా శ్రీనివాసరావు, బాలచంద్రం, బాబు, వినోద్, సువర్ణరాజు, షేక్ అమీర్, బ్రహ్మయ్య, ప్రవీణ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయంలో ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలం లోని తోకపల్లి గ్రామంలోని సచివాల యంలో జిల్లా డ్వామా పీడీ కె శీనా రెడ్డి శుక్రవారం అకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలోని రికార్డులను పరిశీలించారు. సచివా లయం ఉద్యోగులు కచ్చితంగా సమయ పాలన పాటిం చాలని సూచించారు. జగనన్న కాలనీలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి, లబ్ధిదారులు త్వరగా ఇల్లులు పూర్తి చేయాలని సూచించారు. ఎవరికైనా పట్టాలు ఇచ్చి ఇల్లు కట్టడం ప్రారంభించకపోతే ఆ పట్టాలు క్యాన్సిల్ చేయాలని అధికారులకు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాసర్‌రెడ్డి హౌసింగ్ ఏఈ శ్రావ్య ఏపీవో సాంబశివయ్య, సర్పంచ్ జిలెల్ల మల్లీశ్వరి సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

సుందరయ్య సేవలు మరవలేనివి

విశాలాంధ్ర-వెలిగండ్ల : పుచ్చలపల్లి సుందరయ్య ప్రజల కు చేసిన సేవలు వెలకట్టలేని మరవరానివని సీపీఎం పార్టీ వెలిగండ్ల మండల నాయకులు రావెళ్ల మాలకొండయ్య తెలి పారు. శుక్రవారం మండలంలోని రామలింగాపురం గ్రామంలో ఆయన చిత్రపటానికి కాకర్ల ధనలక్ష్మి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1946, 51 భూమికోసం భుక్తి కోసం పేదల విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో సుందరయ్య ప్రత్యక్ష పాత్ర పోషించారని ఆ పోరాటంలో ఆనాటి మహిళలు ప్రదర్శించిన ధైర్యసహసాలను, ఆయన అత్యంత గౌరవంతో ప్రేమాభిమానాలతో కొనియాడారన్నారు అదే బాటలో ఆయన ఆశయాలను ఆలోచన విధానాన్ని కార్యకర్తలుగా ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత నేటి తరం పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రమాదేవి, కాకర్ల నాగేశ్వరి, తరుణ్, మోహన్ వంశీ, ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన ఎంపీపీ

విశాలాంధ్ర-చీమకుర్తి : మండలంలోని ఇలపావు లూరు, గాడిపర్తివారిపాలెం గ్రామాలలో జరుగు తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను స్థానిక ఎంపీపీ యద్దన పూడి శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం దృష్టిలో ఉంచుకొని ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు పనిచేసే విధంగా ఉండాలని కొలతల ప్రకారం ప్రతి మనిషికి 252 రూపాయలు ప్రతిరోజు కూలి డబ్బులు గవర్నమెంట్ ఇస్తుందని కూలీలకు తెలిపారు. పని జరుగుతున్న ప్రదేశాల లో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను మజ్జిగ ప్యాకెట్లను ఉంచాలని నీడ కొరకు టెంట్లను ఏర్పాటు చేయాలని, వారానికి ఒకరోజు స్థానిక సచివాల యంలో పని చేస్తున్న ఏఎన్ఎం ద్వారా లేదా ఎం పి హెచ్ ఓ ద్వారా నైనా కూలీల ఆరోగ్యం పై చూచనలు తెలిపే విధంగా చూడాలని గ్రామ సర్పంచ్‌కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇలపావు లూరు గ్రామ సర్పంచ్ పులి రమణమ్మ, గాడిపర్తి వారిపాలెం సర్పంచ్ చల్ల గొలుసుల అయ్య వీరయ్య, తొర్రగుడిపాడు సర్పంచ్ యద్దనపూడి అంజమ్మ, సొసైటీ అధ్యక్షులు సుడిదల భాస్కర్‌రెడ్డి, ఏపీఓ రాఘవరాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంజీఎన్ఆర్ఇజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

పైపులైను మరమ్మతులు

విశాలాంధ్ర-వెలిగండ్ల: సూర వారి పల్లి గ్రామంలో ఇంటింటి పైపులైను మరమ్మతులకు గురి కావడ ంతో వెలి గండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబుకి గ్రామ ప్రజలు తెలియజేయ గా వెంటనే స్పందించి పైపులైన్లను మరమ్మతులు చేసే సిబ్బందిని పంపిం చి పూర్తిచేసి ఇంటింటి కొళాయి ఇబ్బందుల రాకుండా చేశారు.

కొమరోలు మండలంలో రేషన్ డెలివరీ వాహనాలు ఎక్కడ?

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలులోని 1,2 రేషన్ దుకాణాలకు కేటాయించిన రేషన్ సరుకులు పంపిణీ వాహనాలు గత మూడు నెలల నుంచి కనిపించక పోవడంతో రేషన్ కార్డు దారులు రేషన్ సరుకుల కోసం దుకాణాల వద్ద పడిగాపులు కాయల్సి వస్తుందని కార్డు దారులు ఆవేదన చెందుతున్నారని బిసి రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు దివాన్‌భాష ఆందోళన వ్యక్తం చేశారు. గత మూడు మాసాల నుంచి ప్రజలకు సరఫరా చేస్తున్న రేషన్ బియ్యం, కందిపప్పు, చెక్కర పంపిణీ చేసే వాహనం కనిపించడం లేదు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహ న్‌రెడ్డి ప్రతి గడప గడపకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడానికి ప్రతి గ్రామ పంచాయతీకి ప్రతి ఇంటికి సరుకులు సరఫరా చేయడానికి ఏర్పాటు చేసి పేద ప్రజల మన్ననలు పొందుతున్నారు. అయితే కొమరోలు టౌన్‌లో మూడు మాసాల నుంచి వాహనాలు తిరగక వికలాంగులు, వృద్ధులు దిన కూలీకి పోతున్న ప్రజలు సరుకులు సమయా నికి తెచ్చు కోలేక రేషన్ కార్డు దారులు ఇబ్బంది పడుతు న్నారని కాబట్టి తహశీల్దార్, ఎంపీడీవో ప్రజలను దృష్టిలో ఉంచుకొని రేషన్ పంపిణీ చేసే వాహనాలను వెంటనే పునరుధరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన వైసీపీ

టీడీపీ నేతలు ధ్వజం

రాష్ట్రానికి ఇదేం కర్మ వినతులను విడుదల చేస్తున్న టీడీపీ నేతలు

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు వైసీపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మరియు దామచర్ల జనార్ధన్ సూచనమేరకు గుంటూరు రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ నాయకులు మీడియా సమావేశం నిర్వహించడం జరిగినది. ఇప్పటివరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రనికి కార్యక్రమం నియోజకవర్గంలో చేపట్టినప్పుడు ప్రజల నుండి సేకరించిన వినతిపత్రాలను మీడియా సమావేశం నిర్వహించి పార్లమెంట్ కార్యాల యానికి పంపడం జరిగినది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2022లో డిసెంబర్‌లో టీడీపీ ప్రారంభించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రనికి కార్యక్రమానికి స్పందన వచ్చింది. ముఖ్యంగా యువత, మహిళలు, రైతులు పెద్ద మొత్తంలో పాల్గొని ప్రభుత్వ వ్యతిరేకతను తెలియజేశారు. నాలుగేళు గా రాష్ట్రంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు, వారి బాధలు, ప్రజా వ్యతిరేకత ఈ ప్రోగ్రాం ద్వారా బహిర్గతం అయ్యింది.ప్రతి టీడీపీ కార్యకర్త రాష్ట్రంలోని ప్రతి గడపకు చేరుకొని వారి సమస్యలను తెలుసుకునేందుకు ప్రారంభించిన కార్యక్ర మమే "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి". 1.2 కోట్ల కుటుంబాలు 4 ఏళ్ల అసమర్థ వైసీపీ పాలనపై తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా తాము ఎదుర్కొంటున్న సమస్యల్ని టీడీపీ నాయ కులకు వివరించారు. గడప గడపకూ మనప్రభుత్వం ప్రచారం సందర్భ ంగా ప్రతి వైసీపీ మంత్రులకు, ఎమ్మెల్యేలకు, స్థానిక నాయకులకు ఎదురైన ప్రజాఆగ్రహం, దారుణమైన వైసిపి పాలనతో ప్రజలు ఎంతగా విసిగి పోయారో రాష్ట్ర ప్రజలకు కనువిప్పు అవుతోందన్నారు. ఈ జగన్ మోసపు రెడ్డి మద్యపాన నిషేధం పేరుతో మహిళల్ని తప్పు దోవ పట్టించి అధికా రంలోకి వచ్చారు అని 2022 జూన్ నాటికి రోడ్ల మరమ్మతులు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఒక్క పని చేయలేదు అని, అధికారంలోకి వచ్చి 4 ఏళ్లు గడుస్తున్నా సామాన్యులకు చేసింది ఏమీ లేదని తెలిపారు. జగన్ అండ్ కో రాష్ట్రాన్ని అడ్డంగా దోచేస్తున్నారు అని ప్రజలను నిలువున దోచేస్తున్న ఈ సీఎందేశంలోని అత్యంత ధనిక సీఎంగా ఉన్నారు కానీ రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరి పైనా సగటున రూ.2లక్షల అప్పు ఉంది తెలియ జేసారు. రాష్ట్రంలో 48 లక్షల మంది వరకు గ్రాడ్యు యేట్లు ఉండగా వారి లో 70% మందికి పైగా నిరుద్యోగులు ఉన్నారని తమ పిల్లలను కాలేజీల్లో చదివించాలంటే తల్లిదండ్రులు భయపడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో సైకో పాలన వల్ల నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని టీడీపీ కుటుంబం చేరదీసింది. అన్యా యాలపై పోరాడి అణచివేతదారులను తరిమికొట్టాల్సిన సమయం ఆసన్న మైంది అని రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు కోసం మా భాగస్వామ్య దృక్పథాన్ని సాకారం చేసే దిశగా మాతో కలిసి అడుగు వేయాల్సిందిగా కోరుతు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొఠారి నాగేశ్వరావు, కామేపల్లి శ్రీనివాసరావు, బందారు మదన్, ఉప్పలపాటి నాగేంద్రమ్మ, టి రవితేజ, కనుకుర్తి అంకరాజు, బోడపాటి హరిబాబు మరియు కనుమూరి సుబ్బారావు పాల్గొన్నారు.

గుర్తింపులేని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలను రద్దు చేయాలి

పిడిఎస్‌యు డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లా వ్యాప్తంగా అనేక ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు గుర్తింపు లేకుండా నడుస్తున్నా యని వాటిని వెంటనే రద్దు చేయాలని కోరుతూ ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్ రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఒంగోలు డిఈఓ కార్యాలయంలోని డిఈఓ కె రమేష్‌కి వినతిపత్రం సమర్పించారు. రాజశేఖర్ మాట్లాడుతూ టెక్నో, ఈ టెక్నో అనే పేర్లు పెట్టి విద్యార్థులను ఆకర్షిస్తున్నాయన్నారు. ఇలా పేర్లు పెట్టకూడదని విద్యా హక్కు చట్టంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలు పాటించడం లేదన్నారు. పాఠశాలలు ప్రారంభం కాక ముందు నుంచే ప్రైవేట్ పాఠశాలలు ప్రచారం చేస్తున్నాయన్నారు.. వీటిని నియంత్రించాలని కోరారు. కోవిడ్ తర్వాత ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో జీవనం సాగిస్తుంటే ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు వారి వద్ద నుంచి ఫీజుల రూపంలో వాళ్లని పీల్చి పిప్పి చేస్తున్నారన్నారు. ప్రైవేట్ పాఠశాలలో పనిచేసే ప్రైవేట్ ఉపాధ్యాయులకి ప్రతినెల కనీస వేతనం తగ్గ కుండా యాజమాన్యాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలను నియంత్రించాల న్నారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు విద్యాసంవత్సరం ప్రారంభం ముందే విద్యార్థులకి పాఠ్య పుస్తకాలు, యూనిఫారాలు, షూ, బ్యాగ్స్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని కోరారు.

అస్సైన్డ్ భూవివాదం

విశాలాంధ్ర-అర్థవీడు : మండలంలోని పాపినేనిపల్లి రెవెన్యూ ఇలాకా అంకభూ పాలెం లో మరో అస్సైన్డ్ భూమి వివాదం తాజాగా వెలుగు లోకి వచ్చింది. గురు, శు క్రవారాల్లో జరిగిన ఘటనలే అందుకు నిదర్శ నము. సర్వే నెంబర్ 777/2లోని భూమి దున్నెందుకు ఏలూరుకు చెందిన వారు ట్రాక్టర్లతో గురువారం వెళ్లారు.దున్నే ప్రయ త్నం చేశారు. ఈ క్రమంలో పొలంలోనే స్థిర నివాసం ఉంటున్న బైరా శేషాద్రినాయుడు పొలం దున్నతున్న ట్రాక్టర్లకు అడ్డుగా కూర్చున్నారు. నా పొలంలో మీరు ఎలా దున్నుతారని ఏలూరు వాసులను ప్రశ్నించారు. ఈ భూమిని తాము కొనుగోలు చేశామని కోర్టు నుంచి ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకున్నామని అందువల్లే దున్నడానికి వచ్చామని ఏలూరు వాసులు బధులిచ్చారు. ఈ భూమిని 1970లోనే మాపూర్వీ కులకు ప్రభుత్వం అస్సైన్డ్ చేసిందని అప్పటి నుండి తాము తమ కుటుంబ సభ్యులము సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని శేషాద్రినాయుడు స్పష్టం చేశారు. ఇలా సంవా దాల అనంతరం తిరిగి వెళ్లిన ఏలూరు వాసులు శుక్రవారం ఉదయం మళ్ళీ దున్నే ప్రయత్నం చేశారు. శేషాద్రినాయుడు ఎదావి దిగా అడ్డుకు న్నారు. వారసత్వాంగా అనుభవిస్తున్న అస్సైన్డ్ భూమిపై తమకు హక్కు లేదని తహసీల్దార్ తెల్చే వరకు ప్రాణం పోయినా భూమిని వదిలేది లేదని చెప్పారు. అలాగే సంటూ ఏలూరు వాసులు వెనుదిరిగారు. ఇంతకీ ఈ భూమి అస్సైన్డ్ దారులదా లేక కొనుగోలు దారులదా తహసీల్దార్ తెల్చాల్సి వుంది.

25వ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతా

మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని

ఒంగోలు సిమెంట్ రోడ్లలో ప్రారంభిస్తున్న బాలినేని

విశాలాంధ్ర-ఒంగోలు : 25వ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతానని మాజీమంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. 25 వ డివిజన్ పరిధిలోని ఎన్ఆర్ఐ కాలేజీ ఎదురు లైన్ లోని గడపగడప మన ప్రభుత్వం నిధులతో రూ.13 లక్షల 40 వేల రూపాయలతో నిర్మించిన నూతన సిమెంట్ రోడ్డును మాజీ మంత్రి ఒంగోలు ఏమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం ఇంచార్జి మేయర్ వేమూరి సూర్యనారాయణ డివిజన్ నాయకులు బాలినేని శ్రీనివాస్‌రెడ్డిని గజమాలతో సత్కరించారు.ఈ సందర్భంగా రోడ్డు వెంబడి బాలినేని మొక్కలు నాటారు.రోడ్డు ప్రారంభించిన అనంతరం స్థానిక ప్రజలను పలకరిస్తూ నడుచుకుంటూ వెళ్లారు. బాలినేని మీడియాతో మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా గత నెలలో 25 డివిజన్ లో బాలినేని పర్యటించినప్పుడు స్థానికులు రోడ్డు వేయాలని కోరగా అడిగిన వెంటనే రోడ్డు వేయడం జరిగిందని స్థానికులు కూడా చాలా సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో మంజూరు అయినా రోడ్లు, కాల్వల పనులు చక చక జరుగుతున్నాయని అన్నారు. ఈ డివిజన్ లో రూ. 50 లక్షలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కొన్ని పూర్తి అయినవని మరికొన్ని జరుగుతున్నాయని తెలిపారు. ఎండలు కారణంగా గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం వాయిదా వేయడం జరిగిందని తిరిగి 25 నుంచి గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఇన్చార్జి మేయర్ వేమూరి సూర్యనారాయణ మాట్లాడుతూ 25వ డివిజన్ లో రూ.50 లక్షతో అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు , ఓడా చైర్మన్ సింగరాజు మీనా కుమారి,రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, డివిజన్ అధ్యక్షులు పట్నం మధు, కటారి శంకర్, కార్పొరేటర్లు యనమల నాగరాజు,అంబటి ప్రసాద్,తాడి కృష్ణలత,శాండిల్య,గోపిరెడ్డి గోపాల్‌రెడ్డి, ఫైనాన్సియల్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మహబూబ్,వైసీపీ నాయకులు బొమ్మినేని మురళి, సోమశేఖర్, గొర్రెపాటి శ్రీనివాసరావు,పెద్దిరెడ్డి భాస్కర్ రెడ్డి, పసుపులేటి శ్రీనివాసరావు, వెన్నపూస వెంకట్ రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, కరుణాకర్, తిరుపతి, మధు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు చేరవేయడంలో వాలంటీర్లదే కీలకపాత్ర

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు చేరవేయడంలో వాలంటీర్లదే కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ చెప్పారు. ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న వాలంటీర్ల సేవలకు గుర్తింపుగా వారికి సేవా మిత్ర, సేవారత్న, సేవావజ్ర పురస్కారాల ప్రదానం కోసం శుక్రవారం స్థానిక ఏ.1 కన్వెక్షన్ హాలులో నిర్వహించిన "వాలంటీర్లకు వందనం" కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ శ్రీమతి బూచేపల్లి వెంకాయమ్మ, స్థానిక శాసనసభ్యులు బాలినేని శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్థానికంగా ఉంటూ ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని కల్పిం చడంతోపాటు చేస్తున్న సేవలకు గుర్తింపుగా వాలం టీర్లను సన్మానించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నిర్ణయించడం గొప్ప విషయమన్నారు. సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా పరిపాల నలో విప్లవాత్మక మార్పులకు రాష్ట్ర ప్రభుత్వం నాంది పలికిందని ఆయన అన్నారు. సచివాలయాల ద్వారా అందిస్తున్న సేవలలో రాష్ట్రంలోనే మన జిల్లా తొలి రెండు స్థానాలలో నిలుస్తుండడంలో వాలం టీర్ల పాత్ర కూడా కీలకంగా ఉందన్నారు. కోవిడ్ సమయంలోనూ, 50 విడతలుగా ప్రతి ఇంటికీ వెళ్లి ఫీవర్ సర్వే చేసి సమాచారం సేకరించడంలోనూ వాలంటీర్ల సేవల వల్లే రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు. జిల్లాలో మొత్తం 10365 మంది వాలంటీర్లను పురస్కారాలకు ఎంపిక చేశామన్నారు. జడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ వానొచ్చినా, కరోనా వచ్చినా ప్రతి ఇంటికీ అండగా, ధైర్యంగా నిలబడింది వాలం టీర్లేనని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులం దరికీ చేరవేయడంలో వాలంటీర్ల పాత్ర ఎంతో విలువైనదని ఆమె ప్రశంసించారు. బాలినేని శ్రీని వాస రెడ్డి మాట్లాడుతూ వాలంటీర్ల సేవలకు సలాం చేస్తున్నట్లు చెప్పారు. కుల, మత, పార్టీలకు అతీ తంగా ప్రజలకు తలలో నాలుకలా ఉంటూ వారి అవసరాలను గుర్తించి ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్తున్న వాలంటీర్ల రుణం తీర్చుకోలే నిదని ఆయన వ్యాఖ్యానించారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటితో వాలంటీరు మమేకమైన తీరును తాను ప్రత్యక్షంగా చూశానన్నారు. వాలంటీర్లకు ఏ సమస్య వచ్చినా అన్ని వేళలా తాము అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వాలంటీర్ల పనితీరు, ఆ కుటుంబాలు వ్యక్తం చేస్తున్న సంతృప్తి, గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాలలో వాలం టీర్ల హాజరు శాతం, ప్రతి నెలలో మొదటి రోజున 100 శాతం లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ, సంక్షేమ పథకాల అమలులో వాలంటీర్ల క్లస్టర్ పరిధి. లబ్ధిదారుల గుర్తింపు, వివరాల నమోదును ప్రామాణికంగా తీసుకుని కార్పొరేషన్ పరిధిలో 1169 మందిని ఈ పురస్కారాలకు ఎంపిక చేశామన్నారు. సేవావజ్ర క్రింద ఒక్కొక్కరికీ రూ.30 వేలు చొప్పున ఇద్దరిని, సేవా రత్న క్రింద ఒక్కొక్కరికి రూ.20 వేలు చొప్పున 12 మందిని, సేవా మిత్ర క్రింద ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున 1155 మందిని ఎంపిక చేసినట్లు వివరించారు. వీరందరికీ మంజూరు చేసిన రూ.1,18,50,000 విలువైన బ్యాంకు చెక్కును ఈ సందర్భంగా అతిథులు అందించారు. తాము అందిస్తున్న సేవల పట్ల ప్రజలు, వ్యక్తం చేస్తున్న సంతృప్తిని ఈ సందర్భంగా పలువురు వాలంటీర్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పరేషన్ ఛైర్మన్ కుప్పం ప్రసాద్, మాదిగ కార్పొరేష చైర్మన్ కొమ్మూరి కనకారావు, సూర్యబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి కరుణాకర్, మేద కార్పొరేషన్ చైర్మన్ లలితా నాంచారమ్మ, ఓ.యు.డి.ఎ. చైర్మన్ మీనాకుమారి, ఇన్చార్జి మేయర్ వేమూరి సూర్యనారాయణ, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ అల్ల రవీంద్రారెడ్డి, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ ఉషారాణి, పలువురు జడ్పీటీసీలు, ఎంపీపీలు మున్సిపల్ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను
అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలి

రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : వ్యవసాయ సీజన్ ప్రారంభం కాబోతున్నందున రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ చెప్పారు. జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సమావేశం శుక్రవారం ప్రకాశం భవనంలో చైర్మన్ ఆళ్ల రవీంద్రా రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి సురేష్ మాట్లాడుతూ గత ఏడాది వినియోగాన్ని, ప్రస్తుత ఏడాది పరిస్థితులను అంచనా వేసి ముందుగానే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని చెప్పారు. ఎరువులు, విత్తనాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా స్థానికంగానే రైతులకు అందించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ విధానమని చెప్పారు. ఆర్.బి.కె.లు రైతులు అన్ని అవసరాలు తీర్చే ఆధునిక దేవాలయాలు. అవి ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు కూడా ఆర్.బి.కె.ల ద్వారా రైతులకు పూర్తి - స్థాయిలో సేవలు అందించాలని మంత్రి స్పష్టం చేశారు. ఎం.ఆర్.పి. ధరలను ఉల్లంఘించి ఎరువులు, విత్తనాలను విక్రయించకుండా బహిరంగ మార్కెట్ పైనా దృష్టి పెట్టాలని ఆయన ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెలా ఆర్.బి.కె., మండల స్థాయిలో జరిగే వ్యవసాయ సలహా కమిటీ సమావేశాలలో సభ్యులు ప్రస్తావిస్తున్న అంశాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైన అంశాలపై జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సమావేశంలో తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపుదామని ఆయన చెప్పారు. జడ్పీ చైర్పన్ శ్రీమతి బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ ఎలాంటి పరిస్థితి ఎదురైనా అండగా ఉంటామనే ధైర్యం రైతులకు కల్పించాలని పిలుపునిచ్చారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వలన పంటలు దెబ్బతిన్న రైతులను త్వరగా ఆదుకునేలా పర్యవేక్షించాలని ఆమె సూచించారు. బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ కలిసి పనిచేసి రైతులకు అనిలవాలని వెంకాయమ్మ కోరారు. ఎండల వలన పశువులు చనిపోకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపైనా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆమె చెప్పారు. ఆళ్ల రవీంద్రా రెడ్డి మాట్లాడుతూ పంటల సేకరణ, ఈ-క్రాప్ బుకింగ్ ప్రక్రియలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. విభిన్న రకాల పంటలను సాగు చేయడానికి పలువురు రైతులు మొగ్గు చూపుతున్నందున వారి ఆసక్తి మేరకు ఇండెంట్ తీసుకుని విత్తనాలను సరఫరా చేయాలని అధికారులను కోరారు. పెండింగ్లో ఉన్న ఆర్.బి.కె.ల బిల్లులను త్వరగా ప్రభుత్వం నుంచి వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పి.డి.సి.సి. బ్యాంకు ఛైర్మన్ మాదాసి వెంకయ్య, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బేబీరాణి, ఆత్మ పి.డి. అన్నపూర్ణ, డి.ఆర్.డి.ఎ. పి.డి. బాబూరావు, ఏ.పి.ఎం.ఐ.పి. పి.డి. రవీంద్రబాబు, జిల్లా ఉద్యాన అధికారి గోపీచంద్, మార్క్ ఫెడ్ డి.ఎం. హరికృష్ణ, మార్కెటింగ్ ఏ.డి. ఉపేంద్ర, పౌర సరఫరాల సంస్థ డి.ఎం. గ్లోరియా, జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి సుభాషిణి, వ్యవసాయ శాఖ ఏ.డి.లు, ఎ.ఓ.లు, మండలాల వ్యవసాయ సలహా కమిటీల అధ్యక్షులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. వ్యవసాయ, మత్స్య శాఖ రూపొందించిన పోస్టర్లను ఈ సందర్భంగా ఆవిష్కరించారు.

ఒంగోలు సర్వ జన ఆసుపత్రిలో (రిమ్స్) సాయంకాలం ఓపి సేవలు

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు సర్వజన ఆసుపత్రిలో జిజిహెచ్‌లో (రిమ్స్) సాయంకాలం ఓపి సేవలు అందుబాటులో ఉన్నాయని, ఉదయం ఓపిలో నిర్ధారణ పరీక్షలు చేయించుకున్న వారికి ఈ సాయంకాలం ఓపి ఉపయుక్తంగా ఉంటుందని జి జి హెచ్ సూపరెన్ డెంట్ డాక్టర్ భగవాన్ నాయక్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సల్మాన్ రాజు తెలిపారు. డిఎంఈ ఆదేశాల మేరకు తగిన ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రజలకు సత్వర, సమగ్ర వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వారు ఉదయం ఓపి అనంతరం నిర్ధారణ పరీక్షలు చేయించుకున్న తరువాత డాక్టర్ ఒపీనియన్ తీసుకోవడానికి ఈ సాయంకాలం సేవలు ఉపయోగపడతాయని డాక్టర్ భగవాన్ నాయక్ అన్నారు. ఈ మేరకు వైద్యులకు, వైద్య సిబ్బందికి ఆదేశాలు ఇచ్చామన్నారు. కార్యక్రమంలో సిఎస్ఆర్ఎం డాక్టర్ చైతన్య వర్మ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉరివేసుకుని యువకుడి మృతి

విశాలాంధ్ర-దొనకొండ: యువకుడు ఉరి వేసు కుని మృతి చెందాడు. ఈ సంఘటన మండలం లోని నరసింహానాయునిపాలెం గ్రామంలో శుక్ర వారం జరిగింది. తెలిసిన వివరాలు గ్రామానికి చెందిన శృంగారపు చిన్న మస్తాన్‌రెడ్డి (25) తరచూ తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతుం డేవాడు. శుక్రవారం కడుపు నొప్పి తాళలేక తన ఇంట్లోనే ఉరి వేసుకుని మృతి చెందాడు. ఇతనికి వివాహం కాలేదు. తల్లి అనసూయ మ్మ పిర్యాదు మేరకు సంఘటనా స్థలాన్ని ఎస్ఐ యం.సైదుబాబు పరిశీలించారు.

సుందరయ్యకి ఘన నివాళులు

విశాలాంధ్ర-టంగుటూరు : సీపీఐ, సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో టంగుటూరు సెంటర్‌లో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించటం జరిగింది. ముందుగా సీపీఎం జండాను ఎగుర వేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జీ. శ్రీనివాసులు, టంగుటూరు మండల సీపీఎం కన్వీనర్ వీ. మోజస్, టీ.రాము, తన్నీరు సుబ్బారావు, కే శ్రీను, ఎమ్ యానాది, పి.రవి కుమార్, కొప్పోలు బ్రహ్మయ్య, పి. శ్రీను, శ్రీను, టి పాపారావు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. కూలి, కార్మికుల సంఘాలు పెట్టి వారి సమస్యల పరిస్కారం కోసం రాజీ లేని పోరాటాలు నడిపిన ధీరుడు అని కొనియాడారు. తెలంగాణ రైతాంగా విప్లవ పోరాటానికి నాయకత్వం వహించిన వీరుడు సుందరయ్య అని తెలిపారు. సుందరయ్య జీవితాన్ని నేటి తరం ఆదర్శంగా తీసుకొని పని చేయటమే ఆయనకు నిజమైన నివాళి అని తెలిపారు.

మంత్రి సురేష్ వల్లే రాజయ్య మృతి

రాజయ్య కుటుంబానికి రూ.10 లక్షలు ప్రకటించిన చంద్రబాబు
10 లక్షల చెక్కును రాజయ్య కుటుంబానికి అందించిన నూకసాని, ఉగ్ర, గూడూరి, ఇంటూరి
మట్టి ఖర్చుల నిమిత్తం రూ.50వేలు అందజేసిన కందుకూరు టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరావు

బాధిత కుటుంబానికి రూ. పది లక్షల చెక్కును అందజేస్తున్న టీడీపీ నేతలు

విశాలాంధ్ర-ఒంగోలు : యర్రగొండపాలెంలో చంద్రబాబు పర్యటనపై జరిగిన రాళ్ల దాడిలో గాయపడి మృతి చెందిన రాజయ్య మృతికి కారణం మంత్రి ఆదిమూలపు సురేష్ నే అంటూ టిడిపి జిల్లా అధ్యక్షులు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ మండిపడ్డారు. ఆరోజు ప్రశాంతంగా సాగుతున్న రోడ్ షోలో మంత్రి అనుచరులు రాళ్లు వేయడం వల్లే రాజయ్య మృతి చెందడం జరిగిందని నూకసాని ఆరోపించారు. దళితుల పట్ల కపట ప్రేమ చూపి దళితుల హత్యలకు కారకుడుగా మంత్రి సురేష్ ఉంటున్నారని నూకసాని ధ్వజమెత్తరు. రాజయ్య కుటుంబానికి సురేష్ క్షమాపణలు చెప్పాలని నూకసాని డిమాండ్ చేశారు. వెంటనే మంత్రిపై కేసు పెట్టి అరెస్టు చేయాలన్నారు నూకసాని. రాజయ్య మృతి పట్ల నూకసాని బాలాజీ, ఉగ్ర నరసింహ రెడ్డి, ఏరీక్షన్ బాబు, నాగేశ్వరరావు లు నివాళులర్పించారు. చంద్రబాబు రాజయ్య కుటుంబానికి ఆర్థిక సాయంగా రూ.10 లక్షలు ప్రకటించారని, దానిని జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, ఇంచార్జి గూడూరి ఏరీక్షన్ బాబు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావులు రాజయ్య కుటుంబానికి అందించారు. కందుకూరు టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు మట్టి ఖర్చుల నిమిత్తం రూ.50వేలు రాజయ్య కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నూకసాని బాలాజీ, టిడిపి ఇంచార్జ్‌లు గూడూరి ఎరిక్షన్ బాబు, డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

యేసుక్రీస్తు కృపాదీవెనల పండుగలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : యేసుక్రీస్తు కృపా నిరీక్షణ ప్రార్ధన ఫౌండేషన్ 34వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 17,18,19 తేదీలలో మండలంలోని డీజీపేట గ్రామంలో కృపాదీవెనల పండుగలు శుక్రవారంతో ఘనంగా ముగిశాయి. డీజీపేట సంఘ కాపరి రెవ.జగన్ అధ్యతక్షన సాదు యేసోబు మరియమ్మ కుమారుడు రెవ.పాస్టర్ జాన్‌వెస్లీ మరియు రెవ పాస్టర్ హనోక్ రక్షణసంఘం మినిస్ట్రీస్ నాదెండ్ల ఈ కృపాదీవెనల పండుగల్లో పాల్గొని ప్రసంగించారు. ఈ భక్తి నీకు ధైర్యము పుట్టింపదా ? నీ యదార్ధ ప్రవర్తన నీ రక్షణకు ఆధారం కదా అను అంశాలపై ప్రసంగించారు. మండలంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొని పండుగలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నై మిరాకిల్ మినిస్ట్రీస్ పాస్టర్ సాంసన్ ప్రసంగించి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో యేసుక్రీస్తు కృపా నిరీక్షణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఊటుకూరి దేవదానం, శాంతకుమారి, కన్వీనర్ సామేల్, పాస్టర్ జి బంగారయ్య తదితరులు పాల్గొని ప్రసంగించారు.

వైయస్ఆర్ కంటి పరీక్షలు



విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని కోవిలంపాడు పంచాయితీలో సచివాలయం నందు వైయస్ఆర్ కంటివెలుగు పరీక్షలు శుక్రవారం కంటి వైద్యులు ఇమ్మడి వెంకటేశ్వర్లు కంటిపరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కోవిలంపాడు సర్పంచి షేక్ ఖాదర్‌బి బుజ్జి మాట్లాడుతూ సీఎస్‌పురం ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు ఆదేశాలతో శుక్రవారం కోవిలంపాడు సచివాలయం నందు వైయస్ఆర్ కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని, కంటి పరీక్ష నిర్వహించిన వారికి త్వరలో కంటి అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందని బుజ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేద నిరుపేదలను గ్రూపుల్లో చేర్పించాలి

వివోఏల సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం

విశాలాంధ్ర-ముండ్లమూరు : స్వయం సహాయక సంఘాల గ్రూపులలో లేని పేద నిరుపేదలను గుర్తించి వారిని గ్రూపులో చేర్పించాలని వైకేపి ఏపిఎం ఎం హనుమంతరావు అన్నారు. స్థానిక వైకెపి కార్యాలయంలో శుక్రవారం వివో ఏ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని గ్రామాలలో వివో ఏలు ప్రతి ఇంటింటికి తిరిగి గ్రూపు లలో లేని వారిని గుర్తించి వారిని ఒక గ్రూపుగా తయారు చేయాల్సిన బాధ్యత వివోఏలదేనన్నారు. గ్రామాలలో జగనన్న గృహాలు కట్టుకునే వారికి బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించాలన్నారు. స్వయం సహాయక సంఘాల్లోని మహిళలందరూ గేదలు కొనుగోలు చేసుకుని పాల ప్రగతికి పాటుపడా లన్నారు. లోకోస్ యాప్ పై అవగాహన పెంచుకొ వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు గురవయ్య, డేవిడ్, మోహనరావు, అకౌంటెంట్ మార్తమ్మ, వివో ఏలు పాల్గొన్నారు.

చదువుతోపాటు సృజనాత్మకత పెంపొందాలి

విశాలాంధ్ర-చీమకుర్తి : మంచి కథలను వినడం ద్వారా విద్యార్థుల కు సృజనాత్మక ఆలో చన పెరుగుతుందని ఉపాధ్యాయుల నరేంద్ర కుమార్ అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు పుస్తక పఠనం కథల నేర్పించడం జానపద గీతాలు, విద్యార్థులకు డాన్స్ నేర్పించారు. వీటితోపాటు ప్రత్యేకంగా ఇంగ్లీష్ భాషను సులభతరంగా నేర్చుకునే విధానాన్ని విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. దాతల సహకారంతో చల్లటి మజ్జిగ ప్యాకెట్లను విద్యార్థిని విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రతాప్ కుమార్ వెంకటరామిరెడ్డి గ్రంథ పాలకులు సత్యనారాయణ పాల్గొన్నారు.

పంచాయతీలలో స్వచ్ఛ సర్వేక్షన్ కమిటీ పరిశీలన

విశాలాంధ్ర- వెలిగండ్ల: ప్రకా శం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేర కు మండల అధికారి సూచనల తో వెలిగండ్ల సర్వేక్షన్ గ్రామీణ 2023లో భాగంగా మండల స్థాయి కమిటీ సభ్యులు మూడు టీములుగా ఏర్పడి టీం లీడర్ పంచాయతీ కార్యదర్శి షేక్.షకీలా, టీమ్ మెంబర్ గుడిపాటి పల్లి, సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం, టీమ్ మెంబర్ యస్ హై జి, (డ్వాక్రా) గోన సోనియా శుక్రవారం హుస్సేన్ పురం, బల్లవరం, మొగళ్లూరు, మరపగుంట్ల, నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీల నందు ఉన్న మౌలిక సదుపాయాలు ఎస్ డబ్ల్యూ ఎం, ఎస్ డబ్ల్యూ పిసి షెడ్‌లను పరిశీలించి పారిశుధ్య కార్మికులకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య, గిరిధర్, వెల్ఫేర్ అసిస్టెంట్ మేఘన, జనార్ధన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు, ఏఎన్ఎం లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల పట్ల మక్కువ పెంచుకోవాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : విద్యార్థులను, యువతను గ్రంథాలయాలపట్ల ఆకర్షితులను చేసేందుకు సరికొత్త ఉద్యమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమని, మంచికంటి వెంకటేశ్వర రెడ్డి గ్రంథాలయ ఉద్యమ స్ఫూర్తి అభినందనీయమని జిల్లా కలెక్టర్ శ్రీ దినేష్ కుమార్ అన్నారు. ప్రముఖ కవి మంచికంటి వెంకటేశ్వర రెడ్డి చేపట్టిన గ్రంథాలయ ఉద్యమ బైక్ యాత్రను శుక్రవారం కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండువేసవిలో సైతం గ్రంథాలయ ఉద్యమానికి పూనుకోవడం సాహసోపేతమైన చర్య అన్నారు. నేటితరం గ్రంథాలయాల పట్ల మక్కువ పెంచుకోవాలని, ప్రభుత్వాలు సౌకర్యాలు కల్పిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు గ్రంథాలయాల్లో ఎక్కువ సమయం కేటాయించి భవిష్యత్తుకు ఉపయోగపడే ఎన్నో విజ్ఞానకర పుస్తకాలు చదువుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ గ్రంథాలయ ఉద్యమం విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చుండూరి రంగారావు, డాక్టర్ కొర్రపాటి సుధాకర్ బాబు, మంచి పుస్తకం నిర్వాహకులు దావలి సుధాకర్, శ్రీకృష్ణదేవరాయ సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రలో ఉగ్ర నరసింహారెడ్డి

విశాలాంధ్ర-హనుమంతు నిపాడు : నంద్యాల జిల్లా పరిధి లోని బనగానపల్లి నియోజకవర్గంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో యువగళం పాదయాత్రలో శుక్రవారం కనిగిరి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాజీ శాసన సభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని నారా లోకేష్‌కు మద్దతు తెలిపి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమంతునిపాడు మాజీ టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి, రంగసాయి యాదవ్, గంగిరెడ్డి రమేష్ రెడ్డి, ప్రసాద్, ఇంద్ర భూపాల్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి మరియు తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జగనన్నతోనే పేదల సంక్షేమం సాధ్యం

విశాలాంధ్ర-కొమరోలు : వైసీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి తోనే పేదల సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. గురువారం కొమరోలు మండలంలోని చింతలపల్లి సచివాలయం పరిధిలోని ఓబుళాపురం, కొత్తపల్లి, మలికెపల్లి, కశనపల్లి గ్రామంలో నిర్వహించిన 107వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా ఆయా గ్రామాల్లోని ప్రతి గడప - గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని లబ్ధిదారులకు వివరించడంతో పాటు మూడున్నరెళ్ల పాలనలో అందించిన లబ్ధిని వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లోని ప్రజలను అడిగి స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులకు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో వైసీపీ ప్రభుత్వం ముందంజలో ఉందన్నారు. ప్రజా సంకల్ప పాదయాత్రలో జగనన్న పలువురి సమస్యలు తెలుసుకొని ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని హామీలను కూడా నెరవేర్చారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి - సంక్షేమం రెండు కళ్లుగా జగనన్న పాలన అందిస్తున్నరన్నారు. మూడున్నరెళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని వైఎస్సార్ సీపీని రాబోయే ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. అధికారం కోసం అబద్దాలు చెబుతున్న చంద్రబాబును, సినిమా డైలాగులతో మాటల గారడీ చేస్తున్న పవన్ కళ్యాణ్‌కు ప్రజలు నమ్మొద్దు అన్నారు. అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు అందేలా చూడాలన్నారు. ప్రతి గడపలో ప్రజలు వైసీపీ ప్రభుత్వం పట్ల ఆధారాభిమానాలు చూపుతున్నారని ఎమ్మెల్యే అన్నా సంతోషం వ్యక్తం చేశారు. ముందుగా ఎమ్మెల్యే అన్నాను పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనంగా సన్మానించారు. మహిళలు హారతులతో స్వాగతం పలికారు. మండుటెండను కూడా లెక్క చేయకుండా ఎమ్మెల్యే అన్నా ప్రజా సమస్యలు తెలుసుకుంటూ అండగా ఉంటున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ముఖ్య నేతలు, వైస్ ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారదులు, పలువురు పాల్గొన్నారు.